ప్రజల మాట ప్రగతి బాట

దుబ్బాక నియోజకవర్గం

# కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్**



జీడిపల్లిలో ప్రచారం చేస్తున్న మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, పన్యాల భూపతి రెడ్డి

మనోహరాబాద్, అక్టోబర్ 29: పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పన్యాల భూపతి రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో ఆదివారం బీఆర్‌ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్లా కనెక్షన్, వృద్ధులకు పెన్షన్, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల గురించి వివరించారు. గజ్వేల్‌ను అభివృద్ధి పథంలో నడిపించి, గ్రామ గ్రామానికి కోట్లాది నిధులు మంజూరు చేసిన కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ రేఖామల్లేశ్, ఎంపీటీసీ స్వర్ణలతావెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్‌లు మహేందర్‌గౌడ్, ధర్మేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాహుల్ రెడ్డి, భిక్షపతి, నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్, బాలకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, జావీద్‌పాషా, నరేందర్‌గౌడ్, సాయిరాంగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటును సద్వినియోగం చేసుకోవాలి



మిరుదొడ్డిలో ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీసులు

మిరుదొడ్డి, అక్టోబర్ 29: ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మిరుదొడ్డితో పాటు మల్లుపల్లి, అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం కేంద్ర బలగాల అధికారులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక సీఐ మాట్లాడుతూ ప్రజలు చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరైనా బెదిరింపులకు దిగితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదంటే డయల్ 100కు ఫోన్ చేసి తెలపాలన్నారు. ప్రజలు తమ ఓటును మద్యానికి, డబ్బులకు అమ్ముకుండా నిజాయితీగా ఓటు వేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సీవిజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని ఎన్నికల నియమాలకు విరుద్ధంగా ఉన్న వీడియో, ఫొటోలను యాప్‌లో అప్లోడ్ చేస్తే సంబంధిత అధికారులు వాటి పై చర్య తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో మిరుదొడ్డి, భూంపల్లి, దుబ్బాక ఎస్‌ఐలు వై.నరేశ్, భువనేశ్వర్ రావు, గంగారాజ్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ నేతలు



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మెదక్ జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్

మనోహరాబాద్, అక్టోబర్ 29: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం జీడిపల్లికి చెందిన బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పసుల భిక్షపతి, ఎస్‌ఎంసీ చైర్మన్ కృష్ణ బీజేపీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జడ్పీ చైర్‌పర్సన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పెంటాగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ భిక్షపతి, ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, నాయకులు సాయిరాంగౌడ్, రాజు, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మనోహరాబాద్, అక్టోబర్ 29: మనోహరాబాద్ మండల కేంద్రంలో ఎస్ఐ హరీశ్‌గౌడ్ తన తండ్రి ఇమాంపూర్ వెంకటేశ్‌గౌడ్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానే..



అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఎనగుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి
- గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతల ముమ్మర ప్రచారం

దుబ్బాక, అక్టోబర్ 29: దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందుతారని అక్బర్‌పేట-భూంపల్లి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాశ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదర్‌పల్లి, ఎనగుర్తి గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వీటితోపాటు ఎన్నికల మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేసుకుందామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మరోసారి కేసీఆర్ సర్కారును ఆశీర్వాదించాలని కోరారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు మాయమాటలు తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఆయన ఇచ్చిన మ్యానిఫెస్టోలో ఏ ఒక్కటైనా నెరవేర్చారా ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కుమ్మరెంకు కుమార్, గుండ శంకర్, బీఆర్‌ఎస్ నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, సిద్దిరాములు, మల్లయ్య, కిషన్, సురేశ్ ఉన్నారు.

## కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసుకుందాం

**ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



యువతను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్

తూప్రాన్, అక్టోబర్ 29: లక్ష ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే సువర్ణావకాశం గజ్వేల్ నియోజకవర్గ ప్రజలమైన మనకు దక్కిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం తూప్రాన్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో తూప్రాన్ మున్సిపల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ యువజన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఆయన సమక్షంలో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, యువత సుమారు 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ప్రతాప్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తూప్రాన్ మున్సిపల్ యువత సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో బీఆర్‌ఎస్‌తోనే తూప్రాన్ మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలందించవచ్చన్నారు. ఒకప్పుడు తాగునీటికి సైతం కటకటలాడే పరిస్థితి ఉండేదని, కానీ నేడు గోదావరి జలాలతో స్నానాలు కూడా చేసే అదృష్టం మనకు దక్కిందంటే అది కేవలం అపర భగీరథుడు సీఎం కేసీఆర్ కృషి వల్లేనన్నారు. యువత కోసం తూప్రాన్ పట్టణంలో ఐదెకరాల్లో స్టేడియం నిర్మించి, క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. రెండుసార్లు గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచి, సీఎం కేసీఆర్ దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారన్నారు. గజ్వేల్‌లో ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావని, లక్ష మెజార్టీతో సీఎం కేసీఆర్ భారీ విజయం సాధించి సీఎం కావడం తథ్యమని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పని చేస్తున్నదన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, వారి కుటుంబ సభ్యులు సైతం బీఆర్‌ఎస్ సంక్షేమ ఫలాలను పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి, సీనియర్ యూత్ నాయకులు చిటిమిల్ల అనిల్, ఉమర్, అజర్, బందెల నరేశ్, అహ్మద్, గౌతం గౌడ్, వెంకట్ చారి, చెలిమెల నరేశ్, సమీర్, నాని వెంకట్, కాశిరెడ్డి, ఇమ్మాన్యుయేల్, బొడ్డు రవి, ఇమ్రాన్, షారుక్, మహేశ్, పలు యువజన సంఘాలకు చెందిన సుమారు నాలుగు వందల మంది యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

**కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం**



దుబ్బాకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 29: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మూడు రోజులుగా దుబ్బాక మున్సిపాలిటీలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఆదివారం పట్టణంలోని 1, 13, 14 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, స్వామి, సీనియర్ నాయకులు వడ్లకొండ శ్రీధర్, పల్లె రామస్వామిగౌడ్, గన్నె భూంరెడ్డి ఓటర్లతో మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. గులాబీ జెండా జనం గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో పేదల సంక్షేమం కోసమే ఉందన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి దుబ్బాక అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉప ఎన్నికల్లో బీజేపీ మాయమాటలు చెప్పి ఓట్లు వేసుకొని ప్రజలను మోసం చేసిందని, నియోజకవర్గ సమస్యలను అసలే పట్టించుకోలేదన్నారు. దుబ్బాకలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రచారంలో శ్రీరాం రవీందర్, ఎంగారి రాజిరెడ్డి, బండి రాజు, దేవుని రాజు, పండు, ఆకుల దేవేందర్, భగవాన్, కట్కూరి రాంచంద్రం, చరణ్‌తేజ్, ఆస రాజశేఖర్, ఖలీల్, కార్యకర్తలు పాల్గొన్నారు.